


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం, 11-10-2023 సంపుటి : 06 సంచిక : 40 పేజీలు : 8 వెల : రూ 3-00

## భారతదేశం ఉగ్రవాదాన్ని ఖండిస్తుంది

**క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్‌కు భారత్ అండగా నిలిచింది**
**ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు**
**ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నెతన్యాహు ఫోన్**



న్యూఢిల్లీ,అక్టోబర్10( ఇజ్రాయిల్-హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధం 4వ రోజుకు చేరింది. ఈ యుద్ధంలో ఇప్పటివర కు దాదాపుగా 1600 మంది మృత్యువాతపడగా.. వేలమంది గాయాల బారినపడ్డారు. ఇదిలా ఉంటే.. ఇజ్రాయిల్‌పై హమాస్ టెర్రర్ గ్రూప్ చేస్తున్న దాడులను ఖండిస్తూ.. ఆ దేశానికి అంతర్జాతీయ స్థాయిలో అన్ని దేశాలు మద్దతుగా నిలిచాయి. ఈ క్రమంలోనే భారతదేశం కూడా ఇజ్రాయిల్‌కు తమ మద్దతును ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్కడ నెలకొన్న పరిస్థితులను ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును అడిగి తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే బెంజమిన్ నెతన్యాహుతో ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోన్ చేసి మాట్లాడారు.. హమాస్ టెర్రర్ గ్రూప్‌తో జరుగుతోన్న యుద్ధంపై, ఇజ్రాయిల్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. 'ప్రధాని నెతన్యాహుతో ఫోన్ కాల్‌లో మాట్లాడాను. ఇజ్రాయిల్-హమాస్ టెర్రర్ గ్రూప్ మధ్య జరుగుతున్న యుద్ధం, అక్కడ నెలకొన్న పరిస్థితులను నెతన్యాహు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజలు ఇజ్రాయెల్‌కు అండగా నిలిచి ఉన్నారు. భారతదేశం అన్ని రూపాల్లోనూ ఉగ్రవాదాన్ని నిస్సందేహంగా, తీవ్రంగా ఖండిస్తుంది' అని ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.ఇదిలా ఉంటే.. శనివారం ఇజ్రాయిల్‌పై హమాస్ చేసిన మెరుపు దాడి అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయిల్ ప్రధానితో ఫోన్ కాల్‌లో సంభాషించారు. ఆ దాడిలో ఎంతోమంది ప్రజలు చనిపోవడం తనను బాధకు గురి చేసిందని.. ఇజ్రాయిల్‌కి అండగా ఉంటామని పేర్కొన్న విషయం తెలిసిందే.మరోవైపు తమ దేశంలో చొరబడి ఘర్షణలకు పాల్పడుతున్న హమాస్ మిలిటెంట్లను మట్టుబెట్టేందుకు ఇజ్రాయిల్ సైన్యం భీకరంగా పోరాడుతోంది. పాలస్తీనాలోని గాజా స్ట్రిప్‌లోని హమాస్ స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. అలాగే ఇప్పటికే ఇజ్రాయిల్ భూభాగంలోకి ఎంటరైన 1500 మంది ఉగ్రవాదులను హతమార్చినట్టు ఇజ్రాయిల్ సైన్యం వెల్లడించింది. ఇక ఈ యుద్ధం నేపథ్యంలో తన దేశ ప్రజలను ఉద్దేశించిన నెతన్యాహు.. 'తమ దేశంపై దాడికి దిగి.. హమాస్ తప్పు చేసిందని.. అందుకు భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ యుద్ధం మొదలుపెట్టింది హమాస్ అని.. కానీ ముగించేది మాత్రం తామేనని' అన్నారు.

### ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు..

## ముగిసిన నారా లోకేశ్ సీఐడీ విచారణ



విజయవాడ: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సీఐడీ విచారణ ముగిసింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీఐడీ అధికారులు లోకేశ్‌ని ప్రశ్నించారు.విచారణ అనంతరం బయటకు వచ్చిన లోకేశ్ మీడియాతో మాట్లాడారు."గత నెల 30న 41ఏ కింద నాకు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలన్నారు. ఆ మేరకు ఇవాళ విచారణకు హాజరయ్యా. అయితే, ఇన్నర్ రింగ్ రోడ్డుతో సంబంధం లేని అనేక ప్రశ్నలు అడిగారు. ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు నా ముందు పెట్టలేదు. సీఐడీ అధికారులు నన్ను 49 ప్రశ్నలు అడిగారు. నేను, నా కుటుంబసభ్యులు లేని ఇన్నర్ రింగ్ రోడ్డు విషయంలో ఎలా లాభపడ్డారో ఒక్క ప్రశ్న కూడా వేయలేదు. నేను ఇప్పటికే స్పష్టంగా చెప్పా. ఇది కక్షసాధింపు తప్ప ఎలాంటి ఆధారాలు లేని కేసు. ఈ ప్రభుత్వం దొంగ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తోంది. బుధవారం వివిధ పనులతో బిజీగా ఉంటాను.. ఏవైనా ప్రశ్నలు ఉంటే ఎంత సమయమైనా సరే ఇవాళే అడగాలని.. వాటికి సమాధానం చెబుతానని విచారణాధికారిని కోరా. అయినప్పటికీ బుధవారం మరోసారి విచారణకు రావాలని చెబుతూ అక్కడే నాకు 41 ఏ నోటీసులు ఇచ్చారు. ఈరోజు వచ్చిన విధంగానే బుధవారం కూడా విచారణకు హాజరవుతా" అని లోకేశ్ తెలిపారు.

## 'ఏపీ నీడ్స్ జగన్'.. కాదు 'ఏపీ హేట్స్ జగన్': అచ్చెన్నాయుడు

అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన వారందరిపై కేసులు పెట్టడం హేయమైన చర్య అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు.శాంతియుతంగా చేసే నిరసనలపై పోలీసులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం అందరికీ సమానమైనప్పుడు కేవలం ప్రతిపక్ష నాయకులపై కేసులెందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు ఎటువంటి కార్యక్రమానికి పిలుపునిచ్చినా వెంటనే ముందస్తు అరెస్టులు చేయడం పోలీసులకు పరిపాటిగా మారిందన్నారు. సీఎం జగన్ చట్టాన్ని చుట్టంలా వాడుకుంటూ కొంత మంది పోలీసులను వైకాపా ప్రైవేటు సైన్యంలా మార్చుకొని అరాచకాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే స్వేచ్ఛ లేదని.. చివరకు గాలి పీల్చాలన్నా జగన్ అనుమతి కావాలంటారేమోనని వ్యాఖ్యానించారు. ఇలాంటి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. జగన్ చేస్తున్న అరాచకాలను బడుగు, బలహీన వర్గాల ప్రజలు భరించలేకపోతున్నారని అన్నారు. 'ఏపీ నీడ్స్ జగన్'.. కాదు 'ఏపీ హేట్స్ జగన్' అని ప్రజలు పిలుపునిస్తున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు.



## క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో పోటాపోటి వాదనలు

అమరావతి,అక్టోబర్10( స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మళ్లీ జరిగింది. చంద్రబాబు తరఫున హరీష్ సాల్వే, సీఐడీ తరఫున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. విచారణ విధానంపై ఇరుపక్షాల న్యాయవాదులు భిన్నవాదనలు చేస్తున్నారు. చంద్రబాబుకు నోటీసులు జారీ చేయాలని ముకుల్ రోహత్గీ వాదించగా.. ఆ వాదనలను హరీష్ సాల్వే తోసిపుచ్చారు. దీంతో సుప్రీంకోర్టు విధివిధానాలను ఇరుపక్షాల న్యాయవాదులు బెంచ్ ముందుంచారు. అయితే, వాదనలకు ఎంత సమయం కావాలని హరీష్ సాల్వేను జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రశ్నించగా.. కనీసం గంట కావాలని హరీష్ సాల్వే జవాబు చెప్పారు. గంట సమయం అవసరమైనపుడు ఆ తర్వాతే తాను వస్తానని బెంచ్‌కు ముకుల్ రోహత్గీ తెలిపారు. నోటీసులు ఇస్తారా.. అనే విషయాన్ని బెంచ్ తేల్చాలని ముకుల్ రోహత్గీ కోరారు. కొత్తగా నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు హరీష్ సాల్వే. క్రిమినల్ కేసుల్లో మళ్లీ కౌంటర్ అఫిడవిట్ల అవసరమేంటని హరీష్ సాల్వే వాదించారు. నోటీసులు ఇవ్వడం కోర్టు విధానాల్లో భాగమని.. అలా కాకపోతే మళ్లీ మొదటికొస్తుందని రోహత్గీ వివరణ ఇచ్చారు. నోటీసులు అవసరం లేదన్న విధివిధానాలపై ఆధారాలు ఏమైనా ఉన్నాయా.. అని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించగా.. గతంలో వచ్చిన తీర్పులను బెంచ్ ముందు ఉంచుతానని హరీష్ సాల్వే కోర్టుకు తెలిపారు. సెక్షన్ 17 చంద్రబాబుకు వర్తించదంటూ రోహత్గీ వాదనలు వినిపించారు. 2014-16 మధ్య కాలంలో స్కిల్ స్కామ్ జరిగిందని.. ఆ సమయంలో చంద్రబాబు సీఎంగా ఉన్నారని కోర్టుకు తెలిపారు.అయితే, 2021 డిసెంబర్‌లో ఎఫ్ఐఆర్ నమోదైందని రోహత్గీ వాదించారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం మూడు సెక్షన్లు ఐపీసీ ప్రకారం ఏడు సెక్షన్లు నమోదయ్యాయని రోహత్గీ కోర్టుకు తెలిపారు. %ఖీ×=% నమోదు చేసినప్పుడు చంద్రబాబు నిందితుడిగా లేరని.. ఇది రాజకీయ కక్షసాధింపు కాదని స్పష్టమవుతోందన్నారు.

## చంద్రబాబుతో భువనేశ్వరి, బ్రాహ్మిణి, ఎమ్మెల్యే ములాఖత్

**జగన్ ప్రభుత్వ పతనం ఖాయమన్న పయ్యావుల**

అమరావతి,అక్టోబర్10 : రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుతో భువనేశ్వరి, బ్రాహ్మిణి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ములాఖత్ అయ్యారు. 40 నిమిషాల పాటు ములా ఖత్ సాగింది. ఇదిలా ఉంటే చంద్రబాబు 32 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. కోర్టు తీర్పులు, లోకేష్ సిఐడి విచారణ, పార్టీ వ్యవహారాలు, భవిష్యత్ కార్యాచరణపై చంద్రబాబుతో చర్చించారు. బాబుతో భువనేశ్వరి, బ్రాహ్మిణి, పయ్యావుల కేశవ్ ములాఖత్ ములాఖత్ అనంతరం జైలు బయటకు వచ్చి అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జైలులో చంద్రబాబును చూసి బాధ కలిగిందన్నారు. కృష్ణా జలాలపై పార్టీ యంత్రాంగం స్లోగా ఉందని.. మీరందరూ చొరవ చూపకపోతే రాష్ట్రానికి చాలా నష్టం కలుగుతుందని చెప్పారని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అన్యాయం జరుగుతుందని.. ఈ కేసులను రాజకీయ కుట్రగా ప్రజలు భావిస్తున్నారని పయ్యావుల అన్నారు. ప్రజల కోసమే జైలులో ఆలోచన చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల తరుణంలో టీడీపీని ఇబ్బందుల్లో పెట్టాలని చూస్తున్నారని.. జగన్ ప్రభుత్వ పతనం ఖాయమని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు రాజకీయంగా బలంగా ఉన్న టీడీపీని దెబ్బతీయడానికి ఈ ప్రయత్నం చేసిందని పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబుకు మద్దతుగా 54 దేశాల్లో జనం ఆందోళన చేశారని.. చంద్రబాబు వెనకాల లక్షల మంది జనం ఉన్నారని తెలిపారు. అవినీతి జరగలేదు, కక్ష పూరితంగానే చంద్రబాబును అరెస్టు చేశారని జనం నమ్ముతున్నా రన్నారు. ఈ రాష్ట్రానికి జగన్ అవసరం లేదు% ాా%. ఏపీ హేట్స్ జగన్ అంటున్నారని కేశవ్ తెలిపారు.



## 28వ రోజు కొనసాగిన నిరాహారదీక్షలు...



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 10 డోన్ పట్టణంలో బాబు గారి అక్రమ అరెస్ట్ పై నిరసనగా ప్యాపిలి మండలం పెద్దాపుద్దేలా టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ దీక్ష కు సంఘీభావం తెలిపారు.దీక్ష లో కూర్చున్నా వారు:సీనియర్ టిడిపి నాయకులు గడ్డం ప్రసాద్ రెడ్డి, హోసూరి రంగారెడ్డి, కాంతా రెడ్డి ప్యాపిలి మండల ఉపాధ్యక్షుడు,రామాంజనేయులు చౌదరి,గుంతకంటి వెంకటేష్, కృష్ణనా,గడ్డం రామలింగేశ్వర రెడ్డి, సుంక్కన, రామాంజనేయులు, తలారి సుంకన్న, ఓబులేసు, మునికృష్ణ, బేసినపల్లె రామాంజని,గోపాల్,తిరుపతయ్య,పెద్ద రాజు, కమ్మరామచంద్రుడు, సంజీవ, రంగస్వామి, వీరప్ప, అనుమయ్య, నాగరాజు, సురేంద్ర, సుదర్శన్, రాముడు,జగదీశ్వ రెడ్డి, ఆకుల రాముడు, గొల్ల ఈశ్వరరెడ్డి, హనుమంత రెడ్డి, మిద్దె పుల్లన్న, రామిరెడ్డి, తిమ్మాగురుడు ఆచారి, కమ్మ వెంకట రాముడు, ఆదినారాయణ, గుంతకంటి వెంకటేష్, డోన్ మద్దిలేటి, రాజశేఖర్ రెడ్డి, రంగ స్వామి, మధుశేఖర్, కోపల్ల నరేష్, కృష్ణ మూర్తి, పార్లపల్లె తిమ్మాగురుడు, మంగలి రాముడు, కమ్మరి పులింద్ర ఆచారి, కమ్మ వెంకటేష్, మైలా శివకృష్ణ, గుంతకంటి పుల్లన్న తదితరులు.ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, చంద్ర పల్లె లచ్చి గారు,లాయర్ అరుణ్ , అబ్బీరెడ్డి పల్లె గోవిందు, మిద్దపల్లె గోవిందు,గోవిందరెడ్డి, ఉంగరాణిగుండ్ల మద్దయ్య,గార్లదిన్నె సుధాకర్ తదితరులు సంఘీభావం తెలిపారు.

## హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరి..



**వ్యవసాయ పొలంలో 100 మృతదేహాలు లభ్యం**

పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరవుతోంది. దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాలూ దద్దరిల్లుతున్నాయి. ఈ యుద్ధంలో రెండు వైపులా మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగతోంది. ఇప్పటి వరకూ రెండు వైపులా 1,600 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు వేల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు .గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగు రోజులుగా కొనసాగుతున్న యుద్ధంలో ఇజ్రాయెల్ దాడుల్లో 143 మంది పిల్లలు, 105 మంది మహిళలు సహా 704 మంది మరణించారు. 4,000మందికి పైగాగాయపడ్డారు.ఇకహమాస్‌దాడికారణంగా ఇజ్రాయెల్‌లో కనీసం 900 మంది మరణించారు. 2,600 మంది గాయపడ్డారు. బందీలుగాఉన్న100మందిఇజ్రాయెల్ పౌరుల మృతదేహాలు ఓ వ్యవసాయ పొలంలో లభించాయి.మరోవైపు హమాస్‌కు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఘాటుహెచ్చరికలుచేశారు. హమాస్ ఉగ్రవాద సంస్థ రహస్య స్థావరాలను ధ్వంసం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తమపై దాడితో పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ చారిత్రక తప్పిదానికి పాల్పడిందని అన్నారు. ప్రస్తుత యుద్ధం నేపథ్యంలో దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. యుద్ధం తాము ప్రారంభించలేదని తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం, 11-10-2023

## ఎన్నికల తాయిలాలకు లొంగరాదు !

ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. రాజకీయ పార్టీలన్న అదికారం తమదంటే తమదన్న రీతిలో అప్పుడే ప్రకటనలు గుప్పిస్తున్నారు. ప్రజలు ఈ ఎన్నికల నుంచయినా గట్టిగా ఆలోచన చేయాల్సిన వసరం ఉంది. పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చారా లేదా అన్నది చూడాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి సహకరించారా లేదా అన్నది చూసుకోవాలి. ఎన్నికల్లో డబ్బులు, మద్యం, వస్తువుల ఆశలకు లొంగరాదు. లొంగితే మనపై ఐదేళ్లపాటు స్వారీ చేస్తారు. ప్రజలు తమ చెప్పుచేతల్లో ఉండే వారిని గుర్తించాలి. అలాంటి వారికే ఓటేయాలి. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల కోసం పనిచేసే నేతను ఎన్నుకోవాలి. తెలంగాణలో బిఆర్ఎస్ గత పదేళ్లుగా అధికారంలో ఉంది. ఏ మేరకు ప్రజలకు మేలు జరిగిందన్నది చర్చించాలి. మధ్యప్రదేశ్‌లో బిజెపి పాలనపైనా అక్కడి ప్రజలు చర్చించాలి. రాజ.స్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో కూడా కాంగ్రెస్ పాలనపైనా చర్చించాలి. పనిచేసేవారికే ఓటు అన్న ఆలోచనతో సాగాలి. తమ ఓటు ఎంతో విలువయ్యిందని గుర్తించాలి. ఈ ఓటుతో అధికారం చెలాయిం చే అవకాశం ఇవ్వరాదు. ప్రజలకు నిరంతరంగా అందుబాటులో ఉండే వారినే ఎన్నుకోవాలి.తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఐదు రాష్ట్రాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పెరిగింది. రేపటి ఎన్నికల్లో వీరంతా పాల్గొని పాలకులను నిర్దేశించే అవకాశాన్ని వినియోగించు కోవాలి. తెలంగాణలో 2018 ఎన్నికల సమయంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు మహిళా ఓటర్లు 992 మంది ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య 998కి చేరింది. ఛత్తీస్‌గఢ్‌లో 2018లో 995 మహిళా ఓటర్లు ఉంటే.. ప్రస్తుతం ఆ సంఖ్య 1012కు చేరింది. మధ్యప్రదేశ్‌లో 2018లో 917 ఉంటే, ఇప్పుడు 945కు చేరింది. మిజోరాంలో 2018లో 1051 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 1063కు చేరింది. రాజస్థాన్‌లో 914 మంది ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 920కి చేరింది. దీనిని బట్టి మహిళలంతా ఏది చేస్తే అదే సాగుతుంది. వారు ఎలాంటి ప్రభుత్వాలను ఎన్నుకోవాలో చూసుకోవాలి. కేవలం తాయిలాలకు అమ్ముడు పోతే మన నెత్తిన బరువు మోస్తామని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.. తెలంగాణలో నవంబర్ 3న పోలింగ్ జరగనుంది. నవంబర్ 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నవంబర్ 15 నామినేషన్ల ఉపసంహరణకు చివరితేది. నవంబర్ 30న పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహించనున్నారు. మిజోరంలో నవంబర్ 7న పోలింగ్ జరుగుతుంది. ఇక సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా కారణాల రీత్యా ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించ నున్నారు. నవంబర్ 7న తొలి విడత పోలింగ్, 17న రెండో విడత పోలింగ్ జరుగనుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో మాదిరిగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న, రాజస్థాన్‌లో నవంబర్ 23న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఐదు రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎన్నికల్లో ఎవరికి ఓటేయాలన్నది ప్రజల విచక్షణకు సంబంధించిన విషయం. డబ్బు ప్రలోభాలకు లొంగితే అవినీతి నేతలను గద్దెనెక్కించిన వారం అవుతాం. రాష్ట్రం ఏదైనా, అభ్యర్థులు ఎవరైనా ఆచితూచి ఎన్నుకునే నైపుణ్యం ప్రదర్శించాలి. మోసపూరిత ప్రకనటలకు ప్రజలు మోసపోరాదు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఇప్పటి వరకూ ఫలితాల్ని పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌ను గట్టిగా ఢీకొనబోతోంది. ఈసారి ఒపీనియన్ పోల్స్‌లో మంచి సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్ కన్నా ముందు ఉందని చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కనీసం ఐదు సీట్ల గ్యాప్ ఉంటుందని ఒపీనియన్ పోల్ చెబుతోంది. అయితే ఓట్లు పోలరైజ్ అయితే.. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ గ్యాస్ పెరిగే అవకాశం ఉంటుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ ఇంత దూకుడుగా ఉన్నా వెనుకబడిందన్న విశ్లేషణలు వస్తున్నాయి.ఇలాంటి సర్వేలు కూడా ప్రజలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఓటర్లు సర్వేలతో కుస్తీపట్టవద్దు. తెలంగాణ ఏర్పాటు నుంచి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. పదేళ్లుగా ఉన్న పాలన వల్ల ప్రజలకు ఏమేరకు మంచి జరిగిందన్నది ఆలోచన చేయాలి. తమది కుటుంబ పాలనే అని, ప్రజలంతా కుటుంబమే అని చెబుతున్న మంత్రి కెటిఆర్.. ప్రజల్లో ఇతర నేతలకు అవకాశం రాకుండా చేస్తున్నారు. అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తగ్గించడానికి బీఆర్ఎస్ ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తోంది. దళిత బంధు, బీసీ బంధు సహా అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. త్వరలో మరిన్ని పథకాలతో మేనిఫెస్టో ప్రకటిస్తామని చెబుతున్నారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ.. ఇలాంటి పథకాలు ప్రకటిస్తే... ఇప్పటి వరకూ ఎందుకు అమలు చేయలేదన్న ప్రశ్న వస్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. వ్యతిరేకతను అధిగమించడం కత్తి మీద సవాల్ గా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందువల్ల ప్రజలు కూడా అవసరమైతే బిఆర్ఎస్ పాలనపై చర్చించాలి. ఎక్కడికక్కడ నేతలను నిలదీయాలి. ఫలానా పని ఎందుకు చేయలేదో చెప్పమనాలి. ఇకపోతే తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్క చాన్స్ అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత కాలంగా నినదిస్తున్నారు.

## 2.0 వర్షన్ ద్వారా త్వరితగతిన రిజిస్ట్రేషన్ తప్పులు ప్రచారాలను నమ్మవద్దు


మాట్లాడుతున్న సబ్ రిజిస్ట్రార్

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 10 విభారె న్యూస్ : రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ లో 2.0 వర్షన్ నూతన విధానం ద్వారా త్వరితగతిన రిజిస్ట్రేషన్ తో పాటు ఎక్కడి నుండైనా క్రయ విక్రయాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ కమిషనర్ మరియు ఐజి రామకృష్ణ ఆధ్వర్యంలో డిఐజి రవీంద్రనాథ్ మంచి ఫలితాలు వచ్చే విధంగా ఈ వర్షన్ ను తయారు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఆన్లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతరుల మీద ఆధార పడాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారుని ఆధార్ కార్డుతో లింకు చేయబడిన ఫోన్ కు ఓటిపి రావడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. ఈ విధానం ద్వారా ఎలాంటి తప్పు లు జరగవని తప్పుడు డాక్యుమెంట్లు కూడా రావన్నారు. రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను రెండు లేక మూడు ఇంటిని తీసుకోవచ్చని దరఖాసుదారిని ఫోటో ఐడి కార్డు తో సహా డాక్యుమెంట్ ఆన్లైన్లో రావడం జరుగుతుందన్నారు. సబ్ రిజిస్ట్రార్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇన్స్పెక్టర్ జనరల్ రామకృష్ణ చక్కగా డిజైన్ చేయడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా సబ్ రిజిస్టర్ల విలువ తగ్గుతుందని అన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఈ విధానం ద్వారా దళారులపై ఆధార పడాల్సిన పని లేదన్నారు. వార్డు సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని దీనివల్ల వార్డు సెక్రటరీల విలువ పెరుగుతుందని, సబ్ రిజిస్ట్రార్ ల విలువలు తగ్గుతాయన్న వదంతులు వస్తున్నాయని వాటిని నమ్మవద్దన్నారు. మా శాఖ అధికారులైన ఐజి, డిఐజీలు సబ్ రిజిస్ట్రార్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఈ విధానాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా దస్తావేజు లేఖరులకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

## బాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో పాల్గొన్న భూమా అఖిలప్రియ


బాబు అక్రమ అరెస్టుపై వివరిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 10 విభారె న్యూస్ :- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. మండలంలోని మరిపల్లె లో బాబుకు తోడుగా మేము సైతం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. తెదేపాను బలహీనపరిచేందుకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుట్రని ప్రజలకు వివరించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా తెదేపా విషయం ఆగదని అఖిలప్రియ మీడియాతో అన్నారు. చంద్రబా బును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం ద్వారా తెదేపాను బలహీనం చేయాలన్న వైకాపాఆటలుసాగవని ఆమె హెచ్చరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టునుప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయాన్ని ఎవరు అడ్డుకోలేరన్నారు. ఈకార్యక్రమంలోతెదేపా నాయకులుపత్తిపాపిరెడ్డి పాల్గొన్నారు

## మహాలయ పక్షాల ఏకాదశి సందర్భంగా...



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 10 మంగళవారం డోన్ పట్టణానికి చెందిన సాయిరామ్ బాయ్స్ హాస్టల్ నిర్వాహకులు శ్రీ నందీశ్వర్ గారి సహకారంతో స్ఫూర్తి సేవా సమితి సభ్యులు పట్టణంలో గల హోసన్నా వృద్ధాశ్రమం నందు గల వృద్ధులకు, పట్టణంలో గల నిరుపేదలకు, లెప్రసి కాలనీ ప్రజలకు ఇలా మూడు చోట్ల ఆహారాన్ని అందించి వారి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా సాయిరామ్ హాస్టల్ నందీశ్వర్ గారికి స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మధు, టైల్స్ వ్యాపారి సీసంగుంతల మధు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

### ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటాం... ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి..



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి :- అక్టోబర్ 10 ఓటమి భయంతో సిఎం జగన్ రెడ్డి వ్యవస్థల్నీ అడ్డు పెట్టుకొని మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి పై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నాడని, స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తరువాత మరొకటి అక్రమ కేసులు పెడుతున్నారని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేశారని, కానీ జగన్ రెడ్డి మాత్రం రాజకీయ కక్ష తోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని అన్నారు. వ్యవస్థల్నీ మేనేజ్ చేసి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని , వైసీపీ పాలనలో నేరస్తులు బయట తిరుగుతుంటే, నిరపరాదులు చెరసాలలో ఉంటున్నారని అన్నారు. జగన్ రెడ్డి కూడా చంద్రబాబు నాయుడు పై పెట్టిన కేసుల్లో ఒక్కటి కూడా నిరూపించలేదని, ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటాం అని అన్నారు.

## తాడేపల్లిగూడెం లో మందుల షాప్పుపై అధికారులు దాడి

తాడేపల్లిగూడెం 10( )తాడేపల్లి గూడెంలోస్టార్‌మెడికల్ షాపులో పెద్ద ఎత్తున అక్రమ మందులు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో భీమవరం డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆబిద్ అలీ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించారు. అబార్షన్ కిట్లు,ల్ష్లు జోలం మాత్రలతో పాటు పలు రకాల నిషేధిత మందులు స్వాధీనం చేసుకుని షాపు యజమాని సిరాజుద్దీన్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈదాడిలోతణుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘించిన ఓ గనుడు ఎం ఎస్ యూ ఐ

అనంతపురం ప్రతినిధి ఇష్టారాజ్యంగా ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ స్కూల్ పుట్టగొడుగుల పుట్టకొస్తున్న విషయం అందరికి తెలిసిందే వీటిపై ఇంతవరకు శాశ్వతంగా చర్యలు తీసుకోవడం లేదని ఎం ఎస్ యూ ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నగేష్ తీవ్రస్థాయిలోధ్వమెత్తారు ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లా కూడేరు మండల కేంద్రంలోనిఓ వ్యక్తి ఏకంగా ఎం ఇ ఓ కార్యాలయం ఎదురుగానే సాక్షాత్తు ఎన్ హెచ్ 42 జాతీయ రహదారి కి పక్కనే హైస్కూల్ నిర్వహిస్తున్న జీవో నెంబర్ ఒకటి తుంగలో తొక్కేస్తూ నిబంధనలు విరుద్ధంగా స్కూల్లోని నడుపుతున్న ఎంఈఓ ఏ మాత్రం కూడా నామమాత్రంగా చర్యలు తీసుకోక పోవడం ఆశ్చర్యానికి కలిగిస్తుందని పలువురు విద్యార్థి సంఘాలు నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు అంతే కాకుండా ఫీజుల విషయం లో కూడా విద్యార్థులను మానసికంగా ఒత్తిడి చేస్తూ ఏకంగా తరగతి గదుల్లో నుచ్చోపెట్టి అవమానిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో అవసరమైతే కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడ బోమని హెచ్చరించారు

## టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే గంగుల


టిడ్కో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 10విభారె న్యూస్:-ఆళ్లగడ్డ పట్టణ శివారులోనీ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న టిడ్కో గృహాలను శాసనసభ్యులు గంగుల నాని మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఏఈ సురేంద్రారెడ్డి కి పలు సూచనలు ఇచ్చారు. గృహాల లోపలికి వెళ్లి ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించారు. ఈనెల 17న టిడ్కో గృహాలను ప్రారంభించేందుకు అని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తికాని మౌలిక వసతులు వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## అక్రమ మద్యం సీజ్.... రిమాండ్ కు తరలింపు...



విభారె న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 10 ప్యాపిలి మండలములోని గుడిపాడు గ్రామములో ఎక్స్చేంజ్ అధికారులు దాడులు జరపగా 50 కర్నాటక మద్యం ప్యాకెట్లు మరియు 15 లీటర్ల నాటు సారాయి లభించినట్లు ఎక్సైజ్ ఎస్సై భీమ లింగం మంగళవారం స్థానిక ఎక్స్చేంజ్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు పట్టుబడిన నాటుసారా కర్ణాటక మధ్యాన్ని సీజ్ చేసి సంబందించిన ఎక్కలురి రంగమ్మ అను మహిళను మరియు బోరెడ్డి అభిలాష్ రెడ్డి,మూడవత్ రాజు నాయక్ లను అదుపులో తీసుకొని వారి ముగ్గురి వ్యక్తుల మీద కేసు రిజిస్టర్ చేసి, పట్టుబడిన మహిళ ముద్దాయిని జే ఎఫ్ ఎం సి డోన్ వారు ముందర హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు .

## బాబు గారు నిర్దోషిగా బయటకు రావాలని చర్చిలో ప్రార్ధనలు....

విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 10 బేతంచేర్ల లో నారా చంద్రబాబు నాయుడు గారు నిర్ధోషిగా బయటకు రావాలని, ఆయన ఆరోగ్యం బాగుండాలనీ కోరుతూ చర్చి నందు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టిడిపి నాయకులతో కలిసి పార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో బేతంచేర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య, మాజీ జెడ్పీటీసీ బుగ్గన ప్రసన్నలక్ష్మి, సీనియర్ టిడిపి నాయకులు తిరుమలేష్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి క్రిష్టియన్ సెల్ కమిటీ నాయకులు మేకల నాగరాజు, జాకీరుల్ల బేగ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ నాయకులు రవీంద్ర నాయక్, రాంమూర్తి, జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్, అడ్వకేట్ హారుణ్, వాణిజ్య కమిటీ నాయకులు వేంకటేశ్వర్లు, నియోజకవర్గ టిడిపి తెలుగుయువత ఉపాధ్యక్షులు వంశీ,కౌన్సిలర్ రామాంజినేయులు, కౌన్సిలర్ రామగోపాల్, నంద్యాల మధు, షెబ్బీర్ అహ్మాద్, మధులోకేశ్వరెడ్డి, అంజాద్, ప్రార్థన కార్యక్ర మంలో హాజరయ్యారు.



# కర్నూలులో బంగారం గనులు..

కర్నూలు, అక్టోబరు 10, త్వరలో, ఆంధ్రప్రదేశ్‌లోని ఓ గని నుంచి భారీ స్థాయిలో బంగారాన్ని తవ్వి తీయబోతున్నారు. ఇది, దేశంలోనే తొలి, అతి పెద్ద ప్రైవేట్ బంగారు గని. ఈ మైన్ ఓనర్ డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి, ఎర్రగుడి, పగడిరాయి గ్రామాల మధ్య ఈ బంగారు గని ఉంది. దీనిని జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టుగా పిలుస్తున్నారు.జొన్నగిరి ప్రాజెక్టులో పూర్తి స్థాయి ఉత్పత్తి వచ్చే ఏడాది చివరి నాటికి ప్రారంభించడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. ప్రస్తుతం ఈ గనిలో ప్రయోగాత్మకంగా మైనింగ్ పనులు జరుగుతున్నాయి, నెలకు ఒక కిలో పసిడిని (ఏడాదికి 12 కిలోలు) బయటకు తీస్తున్నారు. 2024 అక్టోబరు-నవంబరు నాటికి ఫుల్ స్కేల్ ప్రొడక్షన్ ప్రారంభం అవుతుంది, అప్పుడు ఏడాదికి 750 కిలోల బంగారాన్ని (నెలకు సగటున 62.5 కిలోలు) ఉత్పత్తి చేస్తామని కంపెనీ ఓఆ ప్రసాద్ చెప్పారు.జొన్నగిరి బంగారు గనిని అభివృద్ధి చేస్తున్న జియోమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌లో డీజీఎంఎల్కు 40 శాతం భారీ వాటా ఉంది. ఈ గని కోసం ఇప్పటి వరకు మొత్తం రూ.200 కోట్ల పెట్టుబడి పెట్టారు. ఈ తొలి ప్రైవేట్ గనికి 2013లోనే అనుమతులు వచ్చాయి. బంగారాన్ని తవ్వి తీయడానికి అవసరమైన ముందస్తు పనులన్నీ పూర్తి చేయడానికి 8-10 సంవత్సరాలు పట్టింది.డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్‌కు, కిర్గిజ్‌స్థాన్‌లోనూ ఒక గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు (ఆల్టిన్ టోర్ గోల్డ్ ప్రాజెక్టు) ఉంది. ఆ గనిలో డీజీఎంఎల్కి 60 శాతం వాటా ఉంది. అక్కడ కూడా గోల్డ్ ప్రొడక్షన్ 2024 అక్టోబర్ లేదా నవంబర్‌లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆల్టిన్ టోర్ గోల్డ్ ప్రాజెక్టు నుంచి ఏటా దాదాపు 400 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయాలన్నది కంపెనీ ప్లాన్.డీజీఎంఎల్ను 2003లో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ ప్రమోటర్లకు ఎక్స్‌ప్లోరేషన్ ఒ మైనింగ్ సెక్టార్‌లో మంచి అనుభవం ఉంది. డీజీఎంఎల్ చాలాకాలంగా భారత్ సహా విదేశాల్లో బంగారు అన్వేషణ కార్యకలాపాల్లో ఉంది. మన దేశంలో, ముఖ్యంగా కర్ణాటకలో డీజీఎంఎల్ అన్వేషణ ఫలితంగా హట్టి, ధార్వార్-షిమోగా ప్రాంతాల్లో గోల్డ్ డిపాజిట్స్ బయటపడ్డాయి.2021 నుంచి, వ్యాపార విస్తరణ ఒ వైవిధ్యం కోసం ఇతర కంపెనీలను విలీనం చేసుకోవడం, కొనుగోలు చేయడాన్నీ డీజీఎంఎల్ కొనసాగిస్తోంది.బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, బాఇలో లిస్ట్ అయిన మొదటి ఒ ఏకైక ‘బంగారం అన్వేషణ సంస్థ’ దక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్). వచ్చే ఏడాది చివర నుంచి జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో బంగారం ఉత్పత్తి ప్రారంభిస్తారన్న వార్తతో ఈ స్టాక్ ఈ రోజు రూ. 95.52 వద్ద 5% అప్పర్ సర్క్యూట్‌లో లాక్ అయింది. కేవలం గత ఆరు నెలల కాలంలోనే ఈ స్క్రిప్ దాదాపు డబుల్ (98.34%) అయింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 143% రిటర్న్స్ ఇచ్చింది. గత ఒక ఏడాది కాలంలో (గత 12 నెలల్లో) ఏకంగా రెండున్నర రెట్లు (253%) పెరిగింది.ఇప్పటికే పైలట్ స ఆపరేషన్ ప్రారంభించిన జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి ఉత్పత్తిని ప్రారంభించిన తర్వాత ఏడాదికి 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేస్తుందని ప్రసాద్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 2013లో ప్రారంభించిన బంగారం అన్వేషణ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సుమారు 8-10 సంవత్సరాలు పట్టిందని అని ప్రసాద్ వివరించారు.డెక్కన్ గోల్డ్ మైనింగ్ సంస్థకు 60 శాతం వాటా ఉన్న కిర్గిజ్‌స్థాన్‌లోని మరో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ నుండి 2024 అక్టోబర్ లేదా నవంబర్‌లో ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెప్పారు.ఆల్టిన్ టోర్ గోల్డ్ ప్రాజెక్ట్ సంవత్సరానికి 400 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేస్తుందని వివరించారు. డెక్కన్ గోల్డ్ మైనింగ్ సంస్థను మైనింగ్ రంగంలో లోతైన మూలాలు ఉన్న ప్రమోటర్లతో 2003లో స్థాపించినట్టు చెప్పారు. డీజీఎంఎల్ సుదీర్ఘ కాలంగా భారతదేశంతో పాటు విదేశాలలో బంగారు అన్వేషణ కార్యకలాపాలలో పాల్గొంటున్నామని వివరించారు.కర్ణాటకలో డీజీఎంఎల్ చేపట్టిన అన్వేషణలో ధార్వార్ క్రాటన్ ఆర్కియన్ గ్రీన్‌స్టోన్ బెల్ట్‌లలో ఓపెన్ పిట్యుల్ గోల్డ్ నిక్షేపాలను కనుగొందని చెప్పారు.

## మిరప పంట వేసి నాలుగు లక్షలు నష్టపోయిన రైతు

**వైరస్ ప్రభావం వల్ల మూడు**

**ఎకరాల మిరప పంట నాశనం**

దేవనకొండ ,దేవనకొండ మండల పరిధిలోని నెల్లిబండ గ్రామంలో లింగన్న అనే రైతు మూడు ఎకరాల మిరప పంటను సాగు చేశాడు. రెండు నెలల నుండి పైరుని కంటికి రెప్పల తన కన్న కొడుకుల కాపాడుకున్నాడు. తనకు ఉన్న ఆశలని ఆ పంట పైన పెట్టుకున్నాడు. కానీ పాపం తన దురదృష్టావశాతం , తన ఆశలు నిరాశలయ్యేలాగా మిరప పంటకువైరస్ అనే మహమ్మరి అంటుకుంది. ఎన్ని రసాయన మందులు పిచ్చికారి చేసిన, వేల రూపాయలు ఖర్చులు పెట్టి రసాయన మందులు రసాయన ఎరువులు పొలానికి వేసిన ఫలితం లేకపోయింది. చేతికి వచ్చిన పైరును ఎలాగైనా కాపాడుకోవాలి అని గట్టి సంకల్పంతో వేలకొద్దీ అప్పులు చేసి, రసాయన మందులు వాడిన ప్రయోజనం లేకుండా పోయిందని, రైతు లింగన్న తన భార్య విరుపాక్షమ్మ కంటతడి పెట్టుకున్నారు . దాదాపుగా 4 లక్షల నుండి 5 లక్షల దాకా పెట్టుబడి పెట్టినా ప్రయోజనం లేకుండా పోయింది. పంటను కాపాడు కోలేము అని తెలుసుకొని మూడు ఎకరాల మిరప పంటను ట్రాక్టర్ తో దున్నించి తీసివేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మా పైన దయవుంచి మాకు జరిగిన నష్టానికి ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని మమ్మల్ని మా కుటుంబాన్ని మీ దయగల హృదయంతో మా నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎట్టకేలకు ఎర్రకట్టకు మరమ్మత్తులు

విజయవాడ, అక్టోబరు 10, జయవాడలో కీలకమైన మార్గాల్లో ఒకటైె ఎర్రకట్ట బైపాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతులు చేపట్టింది. రెండున్నరేళ్లుగా రోడ్డు మార్గాన్ని పూర్తిగా మూసేయడంతో స్థానికుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో మరమ్మతులు మొదలయ్యాయి.పాతబస్తీ వించిపేట - ఫోర్ మెన్ బంగ్లాల మధ్య ఆర్వోబి మార్గాన్ని రైల్వే అధికారులు మూసేశారు. ప్రమాదకరంగా ఉన్నందున ఈ మార్గంలో రాకపోకలు అనుమతించమని రైల్వే అధికారులు తెల్చేశారు. 2021 జూన్ లో రైల్వే అధికారులు విఎంసి అధికారులతో తలెత్తిన వివాదాల నేపథ్యంలో రోడ్డు మార్గాన్ని మూసేశారు.వంతెన రిటైనింగ్ వాల్ ప్రమాదకరంగా ఉందని చెబుతూ బ్రిడ్జి కింద రాకపోకల్ని పూర్తిగా నిలిపివేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేసినా విజయవాడ డిఆర్ఎం స్పందించలేదు. విజయవాడ ఎంపీ లేఖలు రాసినా ఫలితం లేకపోయింది. రైల్వే అధికారులు స్పందించకపోవడంతో ఎంపీ కూడా చేతులు ఎత్తేశారు.రోడ్డు మార్గాన్ని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కార్పొరేషన్ కు, రైల్వే అధికారులకు పెద్ద ఎత్తున వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోయింది. రెండున్నర ఏళ్ల నుంచి రోడ్డు మూసేయడంతో డీజిల్ లోకో షెడ్, ఎలక్ట్రికల్ లోకోషెడ్, రైల్వే గూడ్స్ షెడ్ లో పని చేసే రైల్వే ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌తో ఉన్న విభేదాల నేపథ్యంలో రైల్వే అధికారులు స్థానికుల వాహనాలు అనుమతించకుండా ప్రజల్ని ఇబ్బంది పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేషన్ అధికారులు కూడా బ్రిడ్జి ఆర్ అండ్ బి పరిధిలో ఉందని చేతులెత్తేశారు.స్థానికుల నుంచి పెద్ద ఎత్తున నిరసన రావడంతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఆర్ అండ్ బి అధికారులకు మరమ్మతులు చేయాలని లేఖ రాశారు. దీంతో విజయవాడ విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నిపుణులు మరమ్మతులకు డిజైన్ లు రూపొందించారు. గోడలు పటిష్టంగా ఉన్నా చెట్లు పెరగడం వల్ల పగుళ్లు వచ్చినట్టు గుర్తించారు. దీంతో ప్రస్తుతం ఉన్న ఖీః గోడలకు బలమైన ఇనుప ప్లేట్లను అమర్చాలని సూచించారు.రిటైనింగ్ వాల్, బ్రిడ్జి మధ్య ఖాళీ పెరగకుండా ఇనుప జాయింట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత పగుళ్లలో కాంక్రీట్ నింపుతారు. గోడలు కూలి భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా “జ” ఆకారంలో చుట్టు ఐరన్ గడ్డర్లు ఏర్పాటు చేస్తామని ఝార్ఖండ్‌కు చెందిన కార్మికులు వివరించారు. పనులు పూర్తి కావడానికి మరో రెండు వారాల సమయం పట్టనుంది.బ్రిడ్జి మరమ్మతులు పూర్తి కానుండటంతో రైల్వే కాలనీకి బస్సులు పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు. కొవిడ్ కు ముందు రైల్వే కాలనీకి ఫోర్ మెన్ బంగ్లా నుంచి గంగూరుకు 23ం సర్వీస్ ఉండేది. ఫోర్ మెన్ బంగ్లా నుంచి ఏలూరు రోడ్డు – రామ వరప్పాడు – బెంజ్ సర్కిల్ మీదుగా ఫోర్ మెన్ బంగ్లాకు 28ం సర్వీస్ నడిపే వారు. అంతకు ముందు ఫోర్‌మెన్ బంగ్లా నుంచి గుంటుపల్లి వ్యాగన్ వర్క్ షాప్ కు 37ం సర్వీస్ నడిచేది. పంజా సెంటర్ నుంచి గాంధీ బొమ్మ వరకు ఆక్రమణలు పెరిగి పోవడంతో బస్సు సర్వీసులు నిలిచి పోయాయి. ఆక్రమణలు తొలగించి బస్సులు పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు

## ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో దూకుడు

విజయవాడ, అక్టోబరు 10, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం జరిగింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు నిందితులుగా ఉండగా, మరో ఐదుగురి పేర్లను ఏపీ సీఐడీ తాజాగా నిందితులుగా చేర్చింది. ఈ నలుగురి పేర్లను సోమవారం చేరుస్తూ ఏసీబీ కోర్టులో ఏపీ సీఐడీ మెమో దాఖలు చేసింది. ఇప్పటికే ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్‌లో చంద్రబాబు నాయుడు ఏ - 1గా, మాజీ మంత్రి పి. నారాయణ ఏ - 2గా, చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ ఏ - 14గా ఉన్నారు. తాజాగా, నారాయణ భార్య రమాదేవిని ఏ - 15గా, రావూరి సాంబశివరావు ఏ-16, ఏ - 17గా ఆవుల మణిశంకర్, ఏ-18గా ప్రమీల, వరుణ్‌కుమార్ కొత్తాపును ఏ - 19గా సీఐడీ చేర్చింది. మాజీ మంత్రి నారాయణ సతీమణి రమాదేవి (ఏ-15)తో నారాయణ కాలేజీ ఉద్యోగి ధనుంజయ్ భార్య ప్రమీల (ఏ - 18), నారాయణ బంధువు ఆవుల మణి శంకర్ (ఏ - 17), నారాయణ భార్య రమాదేవి బంధువు రాపూరి సాంబశివరావు (ఏ - 16), వరుణ్ కుమార్ కొత్తాపు అనే వ్యక్తి పేర్లు కేసులో చేర్చాలని సీఐడీ మెమో దాఖలు చేసింది. క్రైం నంబర్ 16/2021 గా ఇప్పటికే ఏపీ సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. సెక్షన్ 120(ఎ), 409, 420, 166, 167, 34, 35, 37, 218 ఐపిసి, 13(2), 13(1) ఆఫ్ పీసీ యాక్ట్ గా కేసు నమోదు చేసింది.ఈ కేసుకు సంబంధించి నారా లోకేష్‌కు, నారాయణకు విచారణకు తమ ఎదుట హాజరు కావాలని ఇప్పటికే సీఐడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు పిటిషన్ దాఖలు వేయగా.. ఏపీ హైకోర్టు నేడు ఆ పిటిషన్‌ను కొట్టేసిన సంగతి తెలిసిందే.

## మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం

ఏలూరు,జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోంది. వేరే జిల్లా నుండి వచ్చి కూడా ఏలూరు చుట్టుప్రక్కల ప్రాంతాలలో కొనుగోలు చేసి టీవీఎస్ మోటార్ సైకిల్ పై తీసుకొని వెళుతున్నారు. ఒక వ్యక్తి ఇంచుమించు అరటన్ను టీవీఎస్ వాహనంపై తీసుకొని వెళ్లి అక్రమ రేషన్ మాఫియా వారికి అందజేస్తూ లాభం పొందుతున్నారు. అధికారులు ఎప్పుడూ భారీ వాహనాలపైనే దృష్టి సారిస్తున్నారు. కానీ ఇలా పది టీవీఎస్ లపై వెళితే ఒక 5టన్నులు అవుతుంది... అక్రమ రేషన్ మాఫియా వారు తెలివిగా ఇలా టీవీఎస్ మోటార్ సైకిల్ లను పంపించి తెలివిగా వ్యాపారం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వీరిపై దృష్టి సాధించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# హోటళ్లకు, ఎయిర్ పోర్టులకు భలే...భలే



విశాఖపట్టణం, అక్టోబరు 10, రాష్ట్ర కార్యనిర్వాహక రాజధానిగా త్వరలో విశాఖ మారనుంది. ఆ వ్యవహారం ఇంకా న్యాయ వివాదాల్లో ఉండగా ముందస్తు సూచికగా ముఖ్యమంత్రి కార్యాలయం విశాఖ కు మార్చడానికి రంగం సిద్ధమైంది. విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇటీవల కాలంలో ప్రయాణికుల తాకిడి ఊహించని స్థాయిలో పెరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభమైన ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఈ ఎయిర్‌పోర్టు నుంచి మొత్తం 16 లక్షల మంది దేశీయ, అంతర్జాతీయ రాకపోకలు సాగించారు. గత సంవత్సరం ఏప్రిల్?సెప్టెంబర్ మధ్య నాలుగు నెలల్లో 12.5 లక్షల మంది మాత్రమే ప్రయాణించారు. డొమెస్టిక్ విమానాల రాకపోకలు కూడా ఏడాదికి 7,045 నుంచి 7,184కి పెరిగాయి. అయితే రాకపోకలు సాగించిన అంతర్జాతీయ విమాన సర్వీసులు 170 నుంచి 164కి స్వల్పంగా తగ్గాయి. కానీ ఈ నాలుగు నెలల్లో అంతర్జాతీయ విమానాల్లో ప్రయాణించిన వారి సంఖ్యలో మాత్రం పెరుగుదల కనిపించింది. కొన్ని నెలల నుంచి ఈ ప్రయాణికుల సంఖ్య పుంజుకుంటోంది. ఇప్పుడది నెలకు 2.6 లక్షలకు పెరిగింది. కాగా ఈ ఎయిర్‌పోర్టు ఏడాదికి 3.5 మిలియన్ల ప్రయాణికులు రాకపోకల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం 2.5 మిలియన్ల మంది రాకపోకలు సాగిస్తున్నా త్వరలో పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు ప్రయాణికుల రాకపోకలు సాగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.మరికొద్ది రోజుల్లోనే ఈ నెల 24 దసరా కు విశాఖ కు ముఖ్యమంత్రి కార్యాలయం మార్పుకు అత్యంత వేగంగా పనులు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి వస్తే విశాఖ నగర రూపు రేఖలు మారనున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి కోసం విశాఖ కు వచ్చే అతిథులు, అధికారుల తో విమానాలు, హోటళ్ళు కు బాగా గిరాకీ పెరగనుంది.ముఖ్యమంత్రి విశాఖ కు వస్తే విశాఖ విమానాశ్రయానికి కూడా తాకిడి పెరగనుంది. ముఖ్యమంత్రి విశాఖ వస్తే అధికారిక సమీక్షలు ఇక్కడే జరిగే అవకాశం ఉంది కాబట్టి అధికారులు, వీఐపి, వి వీ ఐ పీ లు నగరానికి పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశముంటుంది. దీంతో నగరం నుండి ఇతర మెట్రో నగరాలకు విమాన సేవలను పెంచడానికి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం విశాఖపట్నం మీదుగా నడుస్తున్న విమాన సర్వీసులు హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై మరియు కోల్‌కతాకు వెళ్లే వాటితో సహా విజయవాడ వెళ్ళే విమాన సర్వీసులలో 80 నుండి 90 శాతం ఆక్యుపెన్సీని నమోదు చేస్తున్నాయి. అయితే, భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశం ఉన్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికులకు మరిన్ని విమాన సర్వీసులు అవసరం కానున్నాయి.ప్రస్తుతం విశాఖపట్నం నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం 35 నుంచి 40 విమానాలు నడుస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దసరా నుంచి నగరానికి మారనున్న నేపథ్యంలో వీవీఐపీలు, వీఐపీలు, ప్రభుత్వ పెద్దల రాకపోకలు రెట్టింపు కానున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ సభ్యులు విమాన సర్వీసులను పెంచాలని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎస్ రాజారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు..ప్రస్తుతం పలు రూట్ల విమాన సర్వీసులలో 90 శాతం ఆక్యుపెన్సీ నమోదు అవుతోంది. అలాంటి గమ్యస్థానాలకు మరిన్ని విమాన సర్వీసులను నడిపే అవకాశాలను పరిశీలించాలని కమిటీ పలు విమానయాన సంస్థలను కమిటీ అభ్యర్థించింది. అంతేకాకుండా, ప్రయాణికులలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వారణాసి, దుబాయ్ మరియు మలేషియాలకు విమానాలను ప్రవేశపెట్టడానికి మంత్రిత్వ శాఖకు లేఖ పంపాలని విమానాశ్రయ డైరెక్టర్‌కు కమిటీ సూచించింది.

# మధురవాడలో ఐటీ పార్క్...

విశాఖపట్టణం, అక్టోబరు 10విశాఖపట్నంను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం... విశాఖ అభివృద్ధికి వేగంగా అడుగులు వేస్తోంది. దసరా నుంచి విశాఖ నుంచే పాలన మొదలవుతుందని... సీఎం క్యాంప్ కార్యాలయం కూడా విశాఖకు షిఫ్ట్ అవుతుందని వైసీపీ సర్కార్ ఇప్పటికే ప్రకటించింది. అంతేకాదు.. విశాఖను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తోంది. ముఖ్యంగా ఐటీ పరిశ్రమలపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా భారీ ప్రాజెక్టులకు తీసుకొస్తోంది ఏపీ సర్కార్. ఇప్పటికే... ఐటీతోపాటు ఐటీ ఆధారిత పరిశ్రమల ఆకర్షణలో విశాఖ నగరం ముందంజలో ఉందని నీతి ఆయోగ్ కూడా ప్రకటించింది. ఈ క్రమంలో ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) మరో భారీ ప్రాజెక్ట్ చేపడుతోంది. భారీ ఐటీ బిజినెస్ పార్క్‌ను విశాఖలో ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. అక్కడ ఇప్పటికే అదానీ డేటా సెంటర్‌తో పాటు ఐటీ పార్క్, రహేజా గ్రూపు ఇన్‌ఆర్బిట్ మాల్‌తో పాటు ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పుడు... మధురవాడ హిల్ నెంబర్?3లో భారీ ఐటీ బిజినెస్ పార్క్ ఏర్పాటు చేయబోతున్నారు. 18.93 ఎకరాల విస్తీర్ణంలో ఐ?స్పేస్ పేరుతో ఈ ఐటీ బిజినెస్ పార్కుకు శ్రీకారం చుడుతోంది ఏపీ సర్కార్. ఈ ఐటీ బిజినెస్ పార్కును పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆసక్తిగల సంస్థల నుంచి బిడ్లను కూడా ఆహ్వానించింది ఏపీఐఐసీ. భాగస్వామ్య కంపెనీ ఎంపిక అయిన తర్వాత... నిర్మాణ పనులను ప్రారంభించాల్సి ఉంటుంది. మల్టీనేషనల్ కార్పొరేషన్ సంస్థలను ఆకర్షించేలా ఈ ఐటీ బిజినెస్ పార్కుకు ఏర్పాటు చేయబోతున్నారు. 2వేల 300 కోట్ల రూపాయల పెట్టుబడులతో అభివృద్ధి చేయబోతున్నాయి. అయితే... పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో ఈ పార్కును నెలకొల్పనుండగా.. ఇందులో ఏపీఐఐసీ 26 శాతం వాటా. భాగస్వామ్య కంపెనీది 74 శాతం వాటా ఉంటుంది. అంటే ఈ ప్రాజెక్టు వ్యయంలో ఏపీఐఐసీ 239 కోట్ల రూపాయలను ఈక్విటీ రూపంలో అందిచనుంది. ఇక భాగస్వామ్య కంపెనీలు 681 కోట్ల రూపాయలు సమకూరుస్తాయి. మిగిలిన 1,380 కోట్ల రూపాయలను అప్పుగా సేకరిస్తారు. ఐటీ బిజినెస్ పార్కులో కమర్షియల్ కాంప్లెక్స్‌లతో పాటు మీటింగ్ హాల్స్, బిజినెస్ హోటల్స్, సర్వీస్ అపార్ట్‌మెంట్స్, ఓపెన్ ఎయిర్ థియేటర్, ఫుడ్ అండ్ బేవరేజెస్ ఫెసిలిటీలతో పాటు అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేయనున్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సీఎం కేసీఆర్ భార్య శోభ

తిరుమల ,తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సతిమణీ శోభ మంగళవారం తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. తన భర్త ఆరోగ్యం కోసం స్వామిని మొక్కుకుని, తలనీలాలను సమర్పించారు. సోమవారం ఆమె తిరుమలకు చేరుకున్నారు. మంగళ వారం తెల్లవారుజామున సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం శ్రీవారి అర్చన సేవలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను తీసుకున్నారు.



శోభకు అర్చకులు, టీటీడీ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆమెను అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు. వైసీపీ ఎమ్మెల్యేచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పక్కనే ఉండి ఆమె కు స్వామివారి దర్శనం చేయించారు.

## టీడీపీ మాజీ ఫ్లోర్ లీడర్ హనుమంతరావుపై మండిపడ్డ పుణ్యశీల

విజయవాడ ,రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్య శీల మంగళవారం మీడియాతో మాట్లాడారు. జేఎన్ఎన్ఆర్ఎం హౌసెస్ ఇప్పిస్తామని పేదల వద్ద లక్షలు గుంజిన హబీబ్ బృందాన్నిపోలీసులు రిమాండ్కు తరలించారు. హబీబ్ వాంగ్మూలంలో టీడీపీ మాజీ ఫ్లోర్ లీడర్ హనుమంతరావు ప్రధాన సూత్రధారని చెప్పాడు. నేను అవినీతి చేశానని నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడుహనుమంతరావు. నిజం లేని నాలుగు మాటలు పేపర్ లో రాసుకుని వాగుతున్నావని అన్నారు. హనుమంతరావు నీ చెప్పుతో నువ్వు కొట్టుకునే రోజు దగ్గరలో. 48 డివిజన్ లో 11 మంది లబ్ధి దారులకుఇళ్లు ఇవ్వాలని వీర పాండియన్ ని అడిగితే వారికి ఇళ్లు కేటాయించారని అన్నారు. వాచ్మెన్ చనిపోతే ఏపీఐసీసీ నుంచి మట్టి ఖర్చుల నిమిత్తం 15000 ఇచ్చాము, వారి కుటుంబానికి ఉద్యోగం కావాలాధనం కావాలని అడగగా రెండు లక్షల నగదు కావాలని వారు కోరారు. మా డైరెక్టర్లు మేము నిర్ణయం తీసుకుని వారికి రెండు లక్షల రూపాయల నగదు ఆర్థిక సాయం అందజేశామని అన్నారు.హనుమంతరావు నీది ఒక బ్రతుకేనా... నీ మీద పడ్డ మచ్చను తొలగించుకునేందుకు మాపై బురదలు చదువుతున్నావు. ఏపీఐసీసీలో ఉద్యోగాల కోసం డబ్బులు తీసుకున్నానని ఆరోపిస్తున్నావు దానినిరూపించగలవా...? పార్టీకి రాజీనామా చేస్తాను టిడిపిలోకి వస్తే రెండు కోట్లు ఇస్తారా అని అడిగాను అంటున్నావు. మీ ఎంపీ కేశినేని గాని మీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న దగ్గర గానీ ఎవరి దగ్గరికి రమ్మన్నావస్తాను నిరూపిం చగలవా హనుమంతరావుఅని ప్రశ్నించారు. నా మీద చేసిన ఆరోపణలు నిరూపించకపోతే నీపై పరువు నష్టం దావా వేస్తా. పిచ్చి పిచ్చి కూతలు కూస్తే నీకు చెప్పులు దండ వేస్తాము. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీలకు పెద్దపేట వేశారు.

## పగలే 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి రైతు ఆందోళన





పెద్దకడబూరు అక్టోబరు 10: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం సబ్ స్టేషను దగ్గర రైతులు ఆందోళన వ్యక్తం పరిచారు విద్యుత్ కోతలను ఎత్తి వేయాలని పగలే విద్యుత్ సరఫరా ముద్దు అని, రాత్రిపూట విద్యుత్ సరఫరా వద్దు అని, వేలా పాళాలేని విద్యుత్ సరఫరా మాకు వద్దంటూ నినాదాలు చేశారు. విద్యుత్ సమస్యలనుపరిష్కరించాలని కోరుతూ పగలే ప్రభుత్వం అందజేసే 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం తాలూకా కార్యదర్శి మబ్బు అంజనయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకడబూరులోనివిద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులుధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులువర్షాలులేకపంటలువాడి పోతున్న తరుణంలో విద్యుత్ ను వెళా పాళా లేకుండా సరఫరా చేయడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని వారికి చివరికి విద్యుత్ సరిగా లేకపోవడం వలన వారికి కన్నీరు మిగుతాయి అని తెలిపారు. రైతులకు పగలే విద్యుత్ సరఫరా చేయాలనిసబ్ స్టేషన్ ఆపరేటర్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు

## చేతిపంపుకు మరమ్మతులు ఆనందముతో గ్రామ ప్రజలు



పెద్దకడబూరు అక్టోబరు 10 ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలోని చిన్నకడబూరు గ్రామంలో గత కొద్ది రోజులుగా చేతి పంపు రిపేరికి రావడంతో గ్రామ ప్రజలు నీటి కొరకు అవస్థలు పడుతున్నారని విని రిపేరుకి వచ్చిన చేతిపంపును మంగళవారం మెకానిక్ పౌలయ్య మరమ్మతులు చేశారు. కాలనీవాసులు సహకారంతో చెడిపోయిన బోర్ ను బయటకు తీయించి కొత్త పరికరాల అమర్చి మరమ్మతులు చేశారు. దీంతో చేతి పంపులో నుండి నీళ్లు రావడంతో పరిసరాల కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. మెకానిక్ పౌలయ్య మాట్లాడుతూ గ్రామాల్లో చేతిపంపులు రిపేరికి వస్తే ఎంపీడీఓ ఆఫీసులో ఫిర్యాదు చేయాలన్నారు.

## నేడు దేవనగర్ 2 లో గడపగడపకు రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10 :- గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా పట్టణంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు 27 వ వార్డు దేవనగర్ 2 యందు వార్డు పర్యటన ఉంటుందని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే. మున్సిపల్ ఛైర్ పర్సన్. కో ఆప్షన్ మెంబర్స్. కౌన్సిలర్లు. ఎపి స్టేట్ బోర్డు డైరెక్టర్లు ఇతర ప్రజాప్రతినిధులు టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇంజనీరింగ్ అధికారులు. సచివాలయ సిబ్బంది. అందరూ పాల్గొంటారని తెలిపారు .

# ఏపీ లో కూడా కులగణన చేపట్టాలి

### నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10 :-దేశంలో బీసీల కు మద్దతుగా నిలబడి, దేశ వ్యాపితంగా బిసి కులగణన చేస్తాం అని చెప్పి సీ డబ్యు సీ లో తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీకి, మరియు రాహుల్ గాంధీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మి నరసింహ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయంముందు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి కి బిసి ల మీద ప్రేమ ఉంటే వెంటనే మన రాష్ట్రములో కూడా కులగణన చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న బీసీలు కూడా ఆలోచన చేయండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం బలహీన వర్గాల సామాజిక న్యాయ ప్రస్థానంలోమరో ముందడుగు వేశారని . నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు. దేశంలో బీసీల కుల జనగణనకు ఏకగ్రీవ అంగీకారం తెలపడం చాలా సంతోషమని,ప్రధానంగా మా ఏఐసీసీ అధ్యక్షులు ,మల్లికార్జున ఖర్గే కు,శ్రీ రాహుల్ గాంధీ ,రఘువీరారెడ్డి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కృతజ్ఞతలు తెలియ చేశారు ,మంగళవారం నంద్యాల పట్టణములో నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు జె.లక్ష్మి నరసింహ యాదవ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ గారు ఏఐసీసీ అధ్యక్షుడిని అడగడం వెంటనే ఆయన అచిఅ తీర్మానం చేయించడం చాలా సంతోషమని,కాంగ్రెస్ పార్టీకి 4 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే 3 రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు ఉన్నారని,బీజేపి 10 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే కేవలం ఒక బీసీ ముఖ్యమంత్రి మాత్రమే ఉన్నార ని,దేశంలో బీసీలు, మరియు ఎస్సీ ,ఎస్టీ,ల జనాభా తెలిస్తేనే వారి అభివృద్ధికి,విద్య,వైద్యం,ఆర్థిక, న్యాయానికి కృషి చేయడానికి మార్గాలు మరింత సుగమం అవుతుందనివిద్య,ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ సమానత్వం రావాలనే కుల గణన చేపట్టాలి,మొన్న జరిగిన పార్లమెంట్ లో మహిళ బిల్లు లో కూడా బిసి,ఎస్సి,ఎస్టీ మైనారిటీలకు కూడా సబ్ కోట రిజర్వేషన్ లు. కల్పించాలని కేవలం మా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారు,మరియు సమాజ్ వాదీ పార్టీ,డియంకె,ఆర్జేడీ,పార్టీలు మాత్రమే సబ్ కోటా రిజర్వేషన్లు కావాలని అడిగారు,కానీ మన రాష్ట్రములో అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ప్రభుత్వంకానీ, టీడీపీ ఎంపీ లు కానీ అడగలేదని ,దేశములో 60%బిసి జనాభా ఉన్నప్పటికి విద్య,ఉద్యోగ,రాజకీయాలలో కేవలం 15% లోపలనే ఉన్నారని,బిసి ల మీద ప్రేమ ఉంటే వెంటనే మన ఆంధ్రప్రదేశ్ లో బిసి కులగణన చేపట్టాలని వారి డిమాండ్ చేసారు.కావున బిసి,ఎస్సి,ఎస్టీ,మైనారిటీ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి కాంగ్రెస్ వైపు రావాలని పిలుపునిచ్చారు,కనీసం ఇప్పటికైనా రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేసుకుంటేనే మరొకసారి ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుంద ని బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం జరగాలంటే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఅని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అద్యక్షులు దాసరి చింతలయ్య,డిసిసి ప్రధానకార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి,మైనారిటీ సెల్ జిల్లా అద్యక్షులు పఠాన్ ,పీసీసీ ప్రధాన కార్యదర్శి చింతలమోహన్ రావు,రాష్ట్ర స్పోకెన్ పర్సన్ఉకొట్టు వాసు,ఎస్సి సెల్ జిల్లా అద్యక్షులు నాగలింగం, పాణ్యం కో ఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ యెస్.లక్ష్మన్న,డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.శేఖర్,బాలకృష్ణ,షేక్షా వలి,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి



కోసిగి, అక్టోబర్ 10 (విభారె న్యూస్) ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలందరికీ రక్షగా నిలుస్తుందని మంత్రాలయం శాసనసభ్యులు శ్రీ వై బాలనాగిరెడ్డి అన్నారు.మంగళవారం కోసిగి మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామ సచివాలయం నందు సర్పంచ్ శ్రీమతి జలవాడి నర్సమ్మ అధ్యక్షతన ఈఓపీఆర్డీ అరుణ్ రషీద్ అద్వరంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ,ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రూపకల్పనలో భాగంగా సియం జగనన్న కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశావర్కర్లు,ఏ యన్ యంలు ప్రతి ఇంటికి వెళ్ళి వ్యక్తిగత ఆరోగ్య వివరాలను సేకరించి, అందుకు అనుగుణంగా మన గ్రామంలోనే మన ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.దాదాపు 453మందికి డాక్టర్లు ప్రవల్లిక,భాగ్యలక్ష్మి నేతృత్వంలో వైద్యసేవలు అందించడం జరిగిందని డాక్టర్లు మనోజ్ కుమార్,అభిరావ్ తెలిపారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ క్యాత్సాయని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్ఠిక ఆహారం స్టాల్ చూపిస్తూ, గర్భవతులు,బాలింతలకు ప్రభుత్వం వారు అందిస్తున్న వైయస్సార్ సంపూర్ణ పోషణ,ఇతర పోషకాల గూర్చి వివరించిన అనంతరం సీమంతం చేసిన గర్భవతులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహాకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు,ఐరనగల్లు శ్రీనివాస రెడ్డి,దశరథ్ రెడ్డి,యన్ నాగరాజు, జగదీష్ స్వామి,షౌఖత్ అలీ, హోళగుంద కోసిగయ్య,దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్,బుళ్ళి నరసింహులు,మల్లికార్జున గౌడ్, లంకారెడ్డి,జెకె మల్లయ్య, ముక్కిరయ్య,జి.వెంకటేష్, జాంబవంత,పురుషోత్తం, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 10 :- నంద్యాల జిల్లా నందికొట్కూరు తాహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వివిధ రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన తహసీల్దార్ సిబ్బంది కి తగు సూచనలు చేశారు .అనంతరం వైయస్ ఆర్ జగనన్న కాలనీ పనులను పరిశీలించి హౌసింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ అధికారులు. హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.

## వైయస్సార్ హెల్త్ క్లినిక్,రక్షిత మంచినీటి పథకం ప్రారంభోత్సవం





కోసిగి,అక్టోబర్ 10(విభారె న్యూస్) సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా తమ గ్రామంలోనే వైద్య సేవలను అందించే విధంగా సచివాలయ పరిధిలోనే వైయస్సార్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయడంతో ప్రజల ముంగిట వైద్య సేవలను అందిస్తున్న ఘనత సియం జగనన్న దక్కుతుందని,మౌళిక సదుపాయాల కల్పనతో గ్రామాల అభివృద్ధికి దోహదం పడుతుందని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. కోసిగి మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డితో కలిసి మంగళవారం మండలపరిధిలోనివందగల్లుగ్రామంలో17.50లక్షల రూపాయల తో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం మరియుకోల్మాన్ పేట గ్రామంలో 18లక్షల రూపాయల తో 15వ ఆర్థిక సంఘం మరియు యంపీ నిధులతో చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ,జగనన్న ఆరోగ్య సురక్ష,వై ఏపీ నీడ్స్ జగన్, బస్సు యాత్ర,ఆడుదాం ఆంధ్రా, పెన్షన్ పెంపు వంటి కార్యక్రమాలతో విసృతంగా ప్రజలతో మమేకమై 2024 ఎన్నికల్లో జగనన్న సారధ్యంలో ప్రభంజనం సృష్టించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వందగల్లు సర్పంచ్ కాల్వ కోరవంజమ్మ,కోల్మాన్ పేట సర్పంచ్ జి జయరాం,డీఈ అశ్వత్థామ,ఏఈలు యుగంధర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి,ఆర్లబండ సహాకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఐరనగల్లు శ్రీనివాసరెడ్డి,దశరథ్ రెడ్డి,జగదీష్ స్వామి,యన్ నాగరాజు,దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్,బుళ్ళి నరసింహులు,మల్లికార్జున గౌడ్,కాల్వలక్ష్మయ్య,యన్నరసింహులు,జడ్ల అంజినయ్య,ఈరన్న, నేలకోసిగి లక్ష్మన్న,జి.హనుమంతు, అయ్యప్ప,సహాదేవ,వి. రమేష్,ఏ.వెంకోబ,గోపాల కృష్ణ,అర్జున్ తదితరలు పాల్గొన్నారు

## ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం పూర్తి చేయాలి... సిపిఐ.



ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 10 విభారె న్యూస్: –ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి సమీవుల్లా, ఏఐకేఎస్ తాలూకా కార్యదర్శి జబ్బర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పశ్చిమ ప్రాంతా రైతుల తలరాతలు మారడం లేదని, వేల ఎకరాలకు నీరు అందించే ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణం చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే నాలుగు టీఎంసీల నీళ్లు అందుతాయని 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 2013లో నాటి ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించాల్సి ఉందన్నారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఉన్నా సమస్య పరిష్కారానికి పూనుకోవడం లేదన్నారు. వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతులు మేలు కలిగే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం నుండి సాధించాలని కోరారు. ఈ సమస్యపై 1, 7 ,8, 10, 11, 12, 16 వార్డు సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాజా, రామంజి, నర్సింలు, ఇస్మాయిల్, వలి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని ఎంచుకొని సాధన కు కృషి చేయాలిసిఐ రమేష్ బాబు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 10 విభారె న్యూస్ :- విద్యార్థినీ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధనకు కృషి చేయాలని పట్టణ సీఐ రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని వైపిపిఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం నీ లక్ష్యసాధన కోసం ఏ విధంగా సాధన చేస్తావు అనే అంశంపై 8,9,10 విద్యార్థులకు వ్యాసరచన పోటీలను సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. 11న బుధవారం ప్రపంచ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తాము అనుకున్న లక్ష్య సాధన దిశగా విద్యార్థులు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీర



విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐ రమేష్ బాబు

రాఘవయ్య, ఉపాధ్యాయులు, దిశా పోలీసులు, వార్డ్ మహిళా పోలీసులు, పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190